



మానుకోటలోని ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్ జాటోతు రాంచంద్రునాయక్



మహబూబాబాద్‌లో స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న రాంచంద్రునాయక్, ఎంపీ బలరాంనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్





మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో పోలీస్‌స్టాల్‌లో గన్‌ను పరిశీలిస్తున్న ప్రభుత్వవిప్ రాంచంద్రునాయక్

- దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రైతు రుణమాఫీ
- మహాలక్ష్మి పథకంతో రూ.500లకే వంట గ్యాస్..
- జిల్లాలో 1.09 లక్షల మందికి నెలకు రూ. 27.86 కోట్ల పింఛన్
- పేదల సంక్షేమమే రాష్ట్ర సర్కార్ లక్ష్యం
- ప్రభుత్వవిప్ జాటోతు రాంచంద్రునాయక్
- ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

ప్రగతి పథంలో తెలంగాణ

మహబూబాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రగతి పథంలో నిలుస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుందని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాంచంద్రునాయక్ సందేశాన్నిచ్చారు.



తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే ఎన్నికల హామీలను అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని రాంచంద్రునాయక్ తెలిపారు. గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, జిల్లాలో ప్రతినెల 14.53 లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారన్నారు.

విద్య, వైద్యరంగాలకు ప్రభుత్వం పెద్దపీట..

రాష్ట్రంలో విద్యా, వైద్యరంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాంచంద్రునాయక్ అన్నారు. పాఠశాలలు, సర్కార్ ఆస్పత్రులకు అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని వివరించారు. జిల్లా ఆస్పత్రిలోని తెలంగాణ ప్రభుత్వ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా 134 రకాల వైద్య పరీక్షలు చేస్తోందని, ఇప్పటి వరకు 2,24963 మంది రోగుల శాంపిల్స్ సేకరించి 6,95,480 రకాల పరీక్షలు చేసినట్లు పేర్కొన్నారు. బడి బాట కార్యక్రమంలో జిల్లాలో 6306 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు 855 పాఠశాలల్లో చదువుతున్న 41,695 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలవుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి 436 పాఠశాలల్లో రూ.12.42 కోట్లతో బడుల్లో మౌళిక వసతులను కల్పించినట్లు చెప్పారు.

మూడు విడతల్లో రైతు రుణమాఫీ..

దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2 లక్ష ల రుణమాఫీ చేశారని రాంచంద్రునాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మొదటి విడతలో 27,652 మంది రైతులకు రూ. 156.02 కోట్లు, రెండో విడతలో 20,426 మంది రైతులకు రూ. 201.93 కోట్లు, మూడో విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. రైతుల జీవితాలకు భరోసా కల్పించాలనే లక్ష్యంతో రైతు బీమా అందజేస్తున్నారని, 18 నుంచి 59 సంవత్సరాల్లోపు రైతులు సహజ లేదా ప్రమాదవశాత్తు మరణిస్తే వెంటనే వారి కుటుంబానికి రూ. 5 లక్షల బీమాను ప్రభుత్వం అందిస్తుందన్నారు.

గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంట్..

మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని రాంచంద్రునాయక్ అన్నారు. జిల్లాలో ప్రతినెల 557 రేషన్‌షాపుల ద్వారా 2.40 లక్షల కార్డులకు 4512 టన్ను ల బియ్యం సరఫరా జరుగుతుందన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా 3,411 మంది లబ్దిదారులకు రూ.34.14 కోట్లు, షాదీముబారక్ లబ్ధిదారులు 161 మం దికి రూ.16.11 కోట్లు అందించడం జరిగిందన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.

1.09 లక్షల మందికి రూ. 27.86 కోట్ల పింఛన్..

జిల్లాలో చేయూత పింఛన్ల కింద 1,09,240 మందికి ప్రతీనెల రూ.27.86 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బోదకాలు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు ప్రతీనెల పింఛన్ అందించి వారికి ప్రభుత్వం చేయూత నిస్తుందని తెలిపారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు బ్యాంకు రుణాలు అందించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటు పడుతుందన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..

అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల అందరిని అలరించాయి. అనతరం ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలందించి, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మానుకోట ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పో, ఎం. డేవిడ్, ఆర్డీవో అలివేలు, జిల్లా అధికారులు నర్మద, రామారావు, వరలక్ష్మి, మరియన్న, నర్సింహాస్వామి పాల్గొన్నారు.





మహబూబాబాద్‌లో సాంస్కృతి కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశాంసా పత్రాలు అందిస్తున్న జాటోతు రాంచంద్రునాయక్



మహబూబాబాద్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

విజిలెన్సులు.. విచారణలు..



కేయూలో అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి

కేయూలో విచారణల కలకలం రేగుతోంది. అవినీతి, అక్రమాల పేరుతో ప్రొఫెసర్లపై ఎంక్వైరీల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే గత వీసీ రమేశ్‌పై ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించగా, తాజాగా పదేళ్ల కిందట వీసీగా పనిచేసిన బి.వెంకటరత్నంపై కూడా విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌లో ప్రభుత్వ నిబంధనలు పాటించలేదని ఆయనకు అధికారులు ఈనెల 12న నోటీసులు జారీ చేశారు. అన్ని వివరాలతో 16వ తేదీన హాజరుకావాలని కోరారు. అలాగే రిజిస్ట్రార్ మల్లారెడ్డి అర్హతలపై కొందరు రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేయాలని ఇన్‌చార్జి వీసీ కరుణను ప్రభుత్వం ఆదేశించింది.

ఇలా.. వరుస సంఘటనలతో వర్సిటీలో ఎప్పుడు, ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

- మాజీ వీసీలపై విజిలెన్స్ విచారణకు ఆదేశం
- ఉద్యోగుల రెగ్యులరైజ్‌పై మాజీ వీసీ వెంకటరత్నంకు నోటీసులు
- ఇప్పటికే మాజీ వీసీ రమేష్‌పై వెల్లువెత్తిన ఆరోపణలు
- తాజాగా రిజిస్ట్రార్ మల్లారెడ్డి అర్హతలపైనా విచారణ
- వరుస సంఘటనలతో మసకబారుతున్న వర్సిటీ ప్రతిష్ఠ

7లో..

రుణమాఫీ సంపూర్ణం

జిల్లాలో 14.253 మంది రైతులకు రూ. 188.0 కోట్ల లబ్ధి

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు 15 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ హామీని సంపూర్ణం, విజయవంతంగా ముగించింది. ఖమ్మం జిల్లా వైరాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సాయంత్రం రూ. 2లక్షల రుణమాఫీని విడుదల చేశారు. మహబూబాబాద్ జిల్లాలో 14253 మంది రైతుల అకౌంట్లకు 11322 కుటుంబాలకు గాను రూ. 188.0 కోట్లు రుణమాఫీ అయింది. దీంతో రూ. 2 లక్షలలోపు అప్పులు ఉన్న రైతులకు స్వేచ్ఛ లభించినట్లుయింది. జూలై 15న రుణమాఫీ జీవోను జారీ చేసిన ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి జూలై 18న రూ. లక్షలోపు మొదటి విడత రుణమాఫీని విడుదల చేశారు. జిల్లాలో మొదటి విడతగా 27,652 మంది రైతులకు రూ.156.02 కోట్లు రుణమాఫీ అయింది. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూలై 30న రెండో విడతలో జిల్లాలో 20,426 మంది రైతులు గాను 18,043 కుటుంబాలకు రూ.201.93 కోట్లు విడుదల చేసింది. కాగా మొత్తం మీద సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విధంగానే రైతులకు రుణమాఫీ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తా

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 15 : వచ్చే మార్చి నెలలో జరగబోయే పదో తరగతి వార్షి పరీక్షలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తానని డాక్టర్ విజయ అన్నారు. మహబూబాబాద్ మండలం మాదవాపురం ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం రూ. 10 వేల విలువ గల మీల్స్ పేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు చదువుకోవాలని సూచించారు. చదువుకు ధనిక, పేద అనే తారతమ్యాలు లేవని, క్రమ శిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాని సూచించారు. త్వరలోనే గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేస్తామన్నారు. హెచ్‌ఎంలు సంకా బద్రి నారాయణ, వెంకన్న, ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు కామాక్షి, శైలజ, ఉపాధ్యాయులు స్నేహలత, నాగయ్య, సౌభాగ్య చంద్రశేఖర్, రమాదేవి, గ్రామ పెద్దలు అంజయ్య, రాజేందర్, లింగన్న, ఉపేందర్ పాల్గొన్నారు.



మదావపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యురాలు విజయ

నిర్మించిన మూడు రోజులకు కూలిన సైడ్‌కాల్వ

నెల్లికుదురు, ఆగస్టు 15 : మండలంలోని బ్రాహ్మకొత్తపల్లిలో నాసికరంగా సైడుకాల్వ పనులు చేపట్టడంతో కూలిపోయిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రాహ్మణకొత్తపల్లిలో గురువారం మాజీవార్డు సభ్యుడు బొల్లు మురళి మాట్లాడారు. మండల పరిషత్ నిధులతో సైడుకాల్వ పనులు చేపట్టారని, మూడు రోజులకే కూలిపోవడం విచారకరమన్నారు. అధికారులు స్పందించి సైడుకాల్వ పనులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మళ్లీ పనులు చేపట్టి సైడు కాల్వను కొనసాగించాలని డిమాండ్ చేశారు.



బ్రాహ్మణకొత్తపల్లిలో కూలిన సైడుకాల్వ

రుచి లేని ఆహారం ఎలా తినాలి?

● కాకతీయ యూనివర్సిటీ మెస్ వద్ద విద్యార్థుల ఆందోళన ● రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదం



కేయూ మెస్ వద్ద భోజనం డబ్బాలతో నిరసన చేస్తున్న విద్యార్థులు



రిజిస్ట్రార్ మల్లారెడ్డితో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ సెక్రటరీ మంద శ్రీకాంత్, తదితర విద్యార్థులు

కేయూక్యాంపస్, ఆగస్టు 15: కాకతీయ యూనివర్సిటీ మెస్‌లో రుచి లేని ఆహారాన్ని పెడుతున్నారని ఆరోపిస్తూ గురువారం కామన్ మెస్ ఎదుట విద్యార్థులు ఆందోళనకు దిగారు. వర్సిటీ ఉన్నతాధికారులకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ మంద శ్రీకాంత్ నేతృత్వంలో బైఠాయించి నిరసన చేశారు. వంట పాత్రలు, ఖాళీ ప్లేట్లు, మెస్ డబ్బాలతో కామన్ మెస్ నుంచి వర్సిటీ మొదటి గేటు వరకు ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. 10 రోజుల కిందటే వర్సిటీ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఉడకని అన్నం విద్యార్థులు తినలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

విషయం తెలుసుకున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి, హాస్టల్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌లు విద్యార్థులను సముదాయించారు. మెస్‌లో నాణ్యత పెంపొందించేలా విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వర్సిటీ అధ్యక్షుడు పురుషోత్తం, సాయికుమార్, ఉపాధ్యక్షుడు బిరెడ్డి జస్వంత్, సహాయకార్యదర్శి పరిమిళ, కుమ్మరి శ్రీనాథ్, వివేక్, రత్నం, అఖిల్, హాతిరాం, రత్నాకర్, హరిస్టాటిల్, భరద్వాజ్, ప్రవీణ్, నాగు, కల్యాణ్, పృథ్వీరాజ్, వేణు, రాకేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ మృతి

ఎల్కతుర్తి, ఆగస్టు 15: ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన మంతుర్తి అనిల్ (30)అనే లారీ డ్రైవర్ మద్యం మత్తులో పురుగుల మందు తాగగా గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. మృతుడు రెండు సంవత్సరాలుగా మద్యానికి బానిసై ఇంటి వద్దనే ఉంటున్నాడు. కాగా, ఈ నెల 10వ తేదిన అతిగా మద్యం సేవించి మద్యం మత్తులో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. ఇంటికి వచ్చిన అనిల్ అపస్మారక స్థితిలోకి వెళ్లగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ అనిల్ మృతి చెందాడు. మృతుడి తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య శైలజ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కొత్తపల్లి పంచాయతీలో ఎగరని జెండా

విస్మరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి



కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

కొత్తగూడ, ఆగస్టు 13 : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీలో జాతీయ జెండా ఎగరలేదు. కార్యదర్శి విస్మరించడంపై గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పంద్రాగస్టును పురస్కరించుకొని గురువారం అన్ని కార్యాలయాల్లో జాతీయ జెండాను అధికారులు ఎగురవేశారు. అయితే కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మాత్రం ఎగురవేయలేదు. ఈ సమాచారంతో జీపీ కార్యాలయం నుంచే పంచాయతీ కార్యదర్శి స్వాతికి ఫోన్‌చేసి వివరణ కోరగా, తన తల్లి అనారోగ్యంతో ఉండగా ఆస్పత్రికి వచ్చినట్లు పేర్కొన్నారు. జీపీ ఆవరణలో ఉండే పాఠశాల జెండానే గ్రామపంచాయతీ జెండాగా భావించామని, జీపీ ఖర్చులతో స్కూల్ జెండానే ఎగురవేశామని కార్యదర్శి వివరించారు. పాఠశాల ఉపాధ్యాయుడు సువర్ణపాక జగ్గారావును వివరణ కోరగా స్కూల్ ఖర్చులతోనే ఉపాధ్యాయులే ఆవిష్కరించారని పేర్కొన్నారు. కాగా, 12గంటల తర్వాత జెండాను గ్రామ ప్రత్యేకాధికారి, ఎదుళ్లపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గుమ్మడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించినట్లు జీపీ కార్యదర్శి వివరించారు. ఈ విషయమై ఎంపీవో రామకృష్ణను వివరణ కోరగా, స్థానిక కార్యదర్శి సెలవులో ఉన్నారని, అయినా ప్రత్యేకాధికారి జెండావిష్కరణ చేయాలని పేర్కొన్నారు. ఎంపీడీవో రవీంద్రప్రసాద్‌ను వివరణ కోరగా కార్యదర్శికి ఎవరూ సెలవు ఇవ్వలేదన్నారు. ఇదిలా వుండగా, జాతీయ జెండాను అవమానించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కింద పడ్డ జాతీయ జెండా

డోర్నకల్ ఎంపీడీవో కార్యాలయంలో ఘటన



డోర్నకల్‌లో నేలవాలిన జాతీయ జెండా

డోర్నకల్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయా జెండాకు అవమానం జరిగింది. డోర్నకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం జాతీయ జెండాను మండల ప్రత్యేక అధికారి నర్సింహామూర్తి ఎగురవేశారు. జెండాను ఎగురవేసిన తర్వాత తాడును వదిలివేయడంతో జెండా నేలపై పడింది. రెండు సెకన్ల తర్వాత జరిగిన పొరపాటును గ్రహించిన ప్రత్యేక అధికారి నర్సింహామూర్తి, ఎంపీడీవో శ్రీనివాసరావు వెంటనే తాడును లాగి మళ్లీ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలు, నాయకుల సమక్షంలోనే ఈ ఘటన చోటు చేసుకోవడంతో అందరు అవాక్కయ్యారు. జాతీయ జెండా నేలపై పడిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

వరంగల్ క్రైం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం షాపులను బంద్ నేపథ్యంలో పలు మద్యం వ్యాపారులు బెల్టు షాపులతో ఒప్పందం చేసుకున్నారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత జంట నగరాల్లోని పలు మద్యం షాపుల నుంచి రూ.లక్షల విలువచేసే మద్యాన్ని బెల్టు షాపులకు తరలించారు. గురువారం అధిక ధరలకు విక్రయించేందుకు పలువురు బెల్టుషాపుల్లో నిల్వ చేసినట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వడ్డెపల్లిలో పెసరు రాజ్‌కుమార్ నివాసంలో నిల్వ ఉంచిన రూ.77వేల మద్యం, వడ్డెపల్లి ప్రాంతంలోని మరో చోట ఎం.రమాదేవి నివాసంలో రూ.50వేల మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం సుబేదారి పోలీసులకు అప్పగించారు. కాగా, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాకరాసికుంటకు చెందిన రాజు నివాసంలో రూ.2లక్షల 86వేల మద్యం స్వాధీనం చేసుకున్నారు. రాజును విచారణ నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ధృవీకరించారు.

విజిలెన్స్‌లు.. విచారణలు..

● కేయూలో అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి ● ఇద్దరు మాజీ వీసీలు, రిజిస్ట్రార్ మల్లారెడ్డి అర్హతలపైనా విచారణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కాకతీయ యూనివర్సిటీ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఆధ్యాపకుల నియామకాలలో అవినీతి, అక్రమాలతోపాటు కోట్లాది రుపాయల యూనివర్సిటీ భూముల అక్రమణలు, నిధులు దుర్వినియోగంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ వీసీలపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అలాగే విద్యార్హతలపై ప్రస్తుత రిజిస్ట్రార్‌పై విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయటం కేయూలో కలకలం రేపుతోంది. మరోవైపు కేయూకు పూర్తిస్థాయి పాలక మండలి నియామకంతో పాటు వైస్ చాన్సలర్ నియామకం కోసం సెర్చ్‌కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఇక్కడివరకు బాగానే ఉన్నప్పటికీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పీహెచ్‌డీ అడ్మిషన్ల వివాదంపై ఎటూ తేల్చకపోవటంతో విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

మాజీ వీసీలపై విజిలెన్స్

2013-15లో కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌గా పనిచేసిన వెంకటరత్నంపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయడం కేయూలో కలకలం రేపుతోంది. 2013లో వీసీగా ఉన్న వెంకటరత్నం అప్పటి ప్రభుత్వం అనుమతి లేకుండా కాకతీయ యూనివర్సిటీలో కనీస కాల పరిమితి కలిగిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయటంపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో హైదరాబాద్ విజిలెన్స్ అధికారుల ఆదేశాల మేరకు వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఈనెల 12వ తేదీన మాజీ వీసీ వెంకటరత్నంకు నోటీసులు పంపించారు. ఈనెల 16వ తేదీ శుక్రవారం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన డాక్యుమెంట్లతో వరంగల్‌లోని విజిలెన్స్ కార్యాలయానికి రావాలని ఆ నోటీసులో సూచించారు. దీంతో పదేళ్ల కిందట రెగ్యులరైజ్ చేసిన సంఘటనకు సంబంధించి ప్రభుత్వం విజిలెన్స్‌వ విచారణకు ఆదేశాలు జారీ చేయటం కేయూలో కలకలం రేగుతోంది. అలాగే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో వైస్‌చాన్సలర్‌గా పనిచేసిన రమేష్‌పై పలు ఆరోపణలు రావటంతో ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. మే 21న కేయూ వైస్ చాన్సలర్‌గా ఉద్యోగ విరమణ చేయనుండగా, ప్రభుత్వం మే 18వ తేదీనే రమేష్‌పై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయటం యూనివర్సిటీలో తీవ్ర కలకలం రేగింది.

రిజిస్ట్రార్‌పై విచారణ

కేయూ ప్రస్తుత రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ప్రొఫెసర్ మల్లారెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అనుభవం, అర్హతలు లేకుండానే అసోసియేట్ ప్రొఫెసర్‌గా కేయూ నియమించిందని, అప్పటి అధికారులు నిబంధనలను ఉల్లంఘించి పదోన్నతి కల్పించారని హనుమకొండకు చెందిన కేఎస్.రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, ఉన్నతావిద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రార్‌గా మల్లారెడ్డికి ఎలాంటి టీచింగ్ అనుభవం, అర్హతలు లేవని, దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. దీనిపై విచారణ చేపట్టాలని ప్రభుత్వం కేయూ ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్‌ను ఆదేశించింది. దీంతో రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై వాకాటి కరుణ విచారణ చేపట్టనున్నారు. ఇలా.. వరుసగా కేయూలో అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుండటంతో చర్చనీయాంశంగా మారింది.

ఈసీ, వీసీ నియామకాలు, సమస్యలపై దృష్టి

కాకతీయ యూనివర్సిటీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ప్రధానంగా కాకతీయ యూనివర్సిటీకి పూర్తిస్థాయి పాలక మండలి(ఈసీ)ని ఇటీవలే ప్రభుత్వం నియమించింది. కేయూకి ఈసీ రావటంతో పాటు ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ అధ్యక్షతన ఇటీవల హైదరాబాద్‌లో కేయూలోని సమస్యలపై ఈసీ చర్చించింది. పీహెచ్‌డీ అడ్మిషన్లను కొనసాగించాలని నిర్ణయించారు. అయితే ఈసీతో పాటు శాశ్వత వైస్‌చాన్సలర్‌ను కూడా నియమించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీని కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసేందుకు ఈసీ నుంచి ఒకరిని సూచించాలని ప్రభుత్వం కోరింది. త్వరలోనే సెర్చ్ కమిటీ వేసి కేయూకి వైస్ చాన్సలర్‌ను కూడా నియమించే అవకాశాలున్నాయనే చర్చ జరుగుతోంది.

విద్యార్థుల సమస్యలు

కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పీహెచ్‌డీ అడ్మిషన్లపై త్వరగా తేల్చాలని విద్యార్థులు కోరుతున్నారు. హస్టళ్లలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరుతున్నారు. అలాగే హస్టళ్ల స్లాబ్‌పై నుంచి ఫ్యాన్ ఊడిపడటం, బిచ్చలు విరిగి పడటంతో విద్యార్థినులకు గాయాలయ్యాయి. ఇలాంటి సంఘనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల కోరుతున్నారు. వీటిపై కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆరోపణలు ఇవీ..

- కాకతీయ యూనివర్సిటీకి కేటాయించిన భూముల్లో వందల ఎకరాల భూములు అధికారుల నిర్లక్ష్యంతో కబ్జాకోరుల్లోకి వెళ్లాయి. కేయూకు సంబంధించిన 229 సర్వే నెంబరులో కేయూ ఉద్యోగులతో పాటు మరికొంతమంది సుమారు 12ఎకరాల భూములను అక్రమంగా కబ్జా చేసి ఇళ్లు నిర్మించుకున్నారు. దీనిపై విద్యార్థులు, అధ్యాకులు ఆందోళన చేయటంతో 13మందికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
- పీహెచ్‌డీ అడ్మిషన్లలో అక్రమాలు జరిగాయని 2023 సెప్టెంబరు నెలలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఇప్పటి వరకు పీహెచ్‌డీ అడ్మిషన్లలో జరిగిన అక్రమాలపై యూనివర్సిటీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.
- ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఫీజుల పేరుతో సుమారు రూ.5కోట్లు స్వాహా చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అలాగే కేయూలో అడ్జంట్ ప్యాకల్టీ (అనుబంధ అధ్యాపకులు)ని నిబంధనలకు విరుద్ధంగా నియమించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- సెలక్షన్ కమిటీ లేకుండా కేయూలో 2023 జనవరి 30న 12మందిని, మార్చిలో నలుగురిని కలిపి మొత్తం 16మందిని పాలక మండలి అనుబంధ అధ్యాపకులుగా నియమించటంపై విమర్శలు ఉన్నాయి.
- కేయూలో సీడ్‌మనీ పేరుతో నకిలీ పరిశోధన ప్రాజెక్టులతో రూ.20లక్షలకు పైగా నిధులు స్వాహ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరుగురు ప్రొఫెసర్లతో కలిసి సీడ్‌మనీ పేరుతో జరిగిన ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్ (అకుట్) బృందం డిమాండ్ చేసిన స్పందన లేదు.
- మెస్ బిల్లుల పేరుతో యూనివర్సిటీలో రూ.2.50కోట్ల స్కామ్ జరిగినట్లుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై ఫిర్యాదులు వచ్చిన గత వీసీ పట్టించుకోలేదనూ ఆరోపణలు ఉన్నాయి.
- కేయూ పరిధిలో మొత్తం 24 ఫార్మసీ కాలేజీలు ఉన్నాయి. అయితే గత విద్యాసంవత్సరం 12 కాలేజీలు డీఫార్మసీ కోర్సును ప్రవేశపెట్టేందుకు అనుమతులు కోరుతూ యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోగా, వీటిలో ఆరు ఫార్మసీకాలేజీలకు మాత్రమే అర్హత ఉండగా, మిగతా ఆరు కాలేజీలకు ఎలాంటి అనుబంధ వైద్యశాలలు లేకపోయినప్పటికీ యూనివర్సిటీ అనుమతులు ఇవ్వటం వివాదస్పదంగా మారింది.
- అసోసియేట్ ప్రొఫెసర్ల, సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.



పెద్దతండాలో ఏర్పాటుచేసిన గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహం

గిరిజన బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

రాష్ట్రంలోనే తొలిసారి పెద్దతండాలో ప్రారంభం

పర్వతగిరి, ఆగస్టు 15: ఇన్నాళ్లూ బతుకమ్మతల్లి విగ్రహాలనే చూశాం. నెత్తిన బతుకమ్మతో తల్లి నడుస్తుండగా పక్కన తన కూతురిని సైతం బతుకమ్మ చేతబూని తీసుకెళ్లే విగ్రహాలున్నాయి. కానీ, గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు గిరిజనులు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పెద్దతండాకు చెందిన గిరిజనులు ప్రతీఏటా తీజ్ పండుగ ఉత్సవాలను జరుపుకుంటుంటారు. దీనిలో భాగంగా గోధుమ బుట్టలను తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. హిందువులు బతుకమ్మలను నిమజ్జనం చేసే చోట బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటుచేసి అక్కడ బతుకమ్మలతో ఆడిపాడి అనంతరం నిమజ్జనం చేస్తారు. అచ్చం అదేవిధంగా బతుకమ్మ ఆడడానికి గాను పెద్దతండావాసులు గిరిజన బతుకమ్మ తల్లి వేషధారణలో ఉన్న విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారుచేయించారు. గిరిజన వేషధారణలో తల్లి నెత్తిన గోధుమ బుట్ట (తీజ్)ను ఎత్తుకోగా, పక్కన కూతురు చేత్తో తీజ్‌బుట్టను పట్టుకుని నడుస్తున్నట్లుగా ఉంది. తండావాసులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని గురువారం ప్రారంభించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడంతో పలువురు వచ్చి ఆసక్తిగా తిలకిస్తున్నారు.

ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వేణుగోపాల్‌గౌడ్

వడ్డెపల్లి, ఆగస్టు 15 : సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా హనమకొండ పట్టణానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ నియమితులయ్యారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వేణుగోపాల్‌గౌడ్ బహు జనుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారు. ఈ నెల 18న హైదరా బాద్‌లోని రవీంద్రభారతిలో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న సర్దార్ సర్వాయిపాపన్న జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వేణుగోపాల్‌గౌడ్‌కు అవకాశం లభించింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

మూడో విడత రుణమాఫీ విడుదల

వరంగల్ వ్యవసాయం, ఆగస్టు 15: రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత రుణమాఫీ చేసింది. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 44.462 మంది రైతులకు రూ.735.29కోట్ల రుణం మాఫీ అయింది. కాగా, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత విడతల వారిగా రుణ మాఫీ చేస్తూ వచ్చింది. ఇప్పటికే మొదటి విడుతలో రూ.లక్ష, రెండో విడతలో లక్షన్నర వరకు రుణమాఫీ చేసింది. గురువారం చివరగా మూడో విడతలో రూ.రెండు లక్షల వరకు రుణమాఫీని ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో రుణమాఫీ ఇలా..

జిల్లా	అకౌంట్లు	కుటుంబాలు	రూ.కోట్లలో
హనుమకొండ	9506	7451	రూ.122.40
వరంగల్	9378	6843	రూ.112.51
భూపాలపల్లి	7670	6258	రూ.103.75
జనగామ	11064	8759	రూ.145.33
మహబూబాబాద్	14253	11322	రూ.188.00
ములుగు	4833	3829	రూ.63.30



మహమూద్‌పట్నంలో ధరలు తగ్గడంతో పారబోసిన బెండకాయలను చూపుతున్న ఎల్లయ్య

రూ.2.25కు కిలో బెండకాయ..!

రవాణాచార్జీలు రావని చెల్కవద్దనే పారబోసిన రైతు

కేసముద్రం (మహబూబాబాద్ జిల్లా), ఆగస్టు 15: బెండకాయ సాగు చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కకపోవడంతో తన చెల్కవద్దనే పారబోసి న ఘటన గురువారం చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని మహమూద్‌పట్నంలో ఏశబోయిన ఎల్లయ్య ఎకరం విస్తీర్ణం లో బెండకాయ, మరో ఎకరంలో వంకాయ సాగు చేస్తున్నాడు. బెండకాయలు విక్రయించేందుకు హోల్‌సేల్ వ్యాపారికి ఫోన్‌చేయగా 22 కిలోల బస్తాను కిలో రూ.2.25ల చొప్పున రూ.50లకు అడిగాడు. దీంతో అసహనంతో రెండు క్వింటాళ్ల బెండకాయలను తనచెల్క వద్ద పారబోశాడు. అలాగే 22 కిలోల వంకాయలను రూ.220కి అడుగుతున్నారని వాపోయాడు. ఈ ధరలతో కూలీలు, రవాణా ఖర్చులు రావని చెల్కవద్దనే పారబోసినట్లు ఎల్లయ్య తెలిపాడు.

వరాలనిచ్చే తల్లీ.. 'వరలక్ష్మి..'

● నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

● ఇంటింటా, ఆలయాల్లో వ్రతాల ఆచరణ



వరంగల్ కల్చరల్, ఆగస్టు 15: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతానికి మహిళలందరూ సిద్ధమయ్యారు. ఈ మేరకు నగరంలోని పలు ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మిని కొలుస్తారు. అమ్మవారి వ్రతాన్ని శ్రావణ మాసంలో వివాహమైన మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించుకుంటారు. హిందూ మహిళలు తమ సౌభగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన మార్గాన్ని ఉపదేశమించమని పార్వతి దేవి పరమ శివుడిని కోరగా వరలక్ష్మి వ్రతం గురించి పరమశివుడు వివరించగా ప్రతీ ఏడాది ముత్తైదువలం దరు ఈ వ్రతాన్ని ఆచరించుకోవాలని తెలిపాడని నానుడి. అష్టలక్ష్మి ఆరాధన ఎంతటి ఫలమిస్తుందో.. వరలక్ష్మి వ్రతం చేపట్టడం కూడా అంతే ఫలాన్నిస్తుందని ధార్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి.

ఆలయాల్లో సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు

శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని పౌర్ణమి ముందుగా వచ్చే శుక్రవారం రోజున సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించుకోవడానికి ఎంజీఎం సెంటర్‌లోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సందర్భంగా నగరంలోని శ్రీభద్రకాళి ఆలయం, బట్టలబజార్‌లోని శ్రీవెంకటేశ్వర ఆలయం, వరంగల్ చౌరస్తాలోని గీతాభవన్, స్టేషన్‌రోడ్డులోని ఆకారపువారి గుడి, వాసవీమాత దేవాలయం, హంటర్‌రోడ్డులోని శ్రీసంతోషిమాత దేవాలయం, ములుగురోడ్‌లోని దత్తక్షేత్రంతో పాటు పలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

పూజా సామగ్రితో సర్వం సిద్ధం

నూతన వస్త్రాలు ధరించి వ్రతానికి కావాల్సిన పూలు, పండ్లు, ప్రసాదాలు, తమలపాకులు, గాజులు, పోక కర్జూరపండ్లు, జాకెట్ ముక్కలు, కొబ్బరికాయలు, రక్షా తోరణాలు, కలశముతో ఏర్పాటు చేసుకొని మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించుకుంటారు. వ్రతం అనంతరం బంధు మిత్రులను ఇరుగు పొరుగు వారిని పసుపు కుంకుమ బొట్టు కోసం పిలిచి వాయినాలు ఇచ్చి ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పొందుతారు.

పూలు, పండ్లకు భలే గిరాకీ..

వరలక్ష్మి వ్రతం అనగానే మొదట గుర్తుకొచ్చేది పూలు, పండ్లు, కొబ్బరికాయలు. ప్రతీ ఒక్కరు వ్రతానికి కావల్సిన పూలు, పండ్లను కొనుగోలు చేస్తారు. ఇప్పటికే పూల ధరలు అధికంగా ఉండడం.. దీనికి తోడు వరలక్ష్మి వ్రతం కావడంతో చామంతి కిలో రూ.400, గులాబీ కిలో రూ.300, లిల్లీ పూలు కిలో రూ.300, మల్లెపూలు కిలో రూ.800 అధిక ధరలు పలుకుతున్నాయి. అరటిపండ్లు కూడా డజన్‌కు రూ.60 నుంచి రూ.80 వరకు పలుకుతున్నాయి. బత్తాయి, ఆపిల్, దానిమ్మపండ్లు సీజన్ ప్రారంభం కావడంతో సైజును పట్టి విరివిగా మార్కెట్లో అందరికి అందుబాటులో ఉన్నాయి. వరలక్ష్మి వ్రతాలు కావడంతో పెద్దసంఖ్యలో మహిళలు పూజా సామగ్రి కొనుగోలుతో మార్కెట్‌లోని ప్రాంతాలు కిటకిటలాడాయి.

నకిలీ బంగారంతో మోసం.!

• రెండు నెలల తరువాత వెలుగు చూసిన వైనం

• బయ్యారంలో దేహశుద్ధి, పోలీసులకు అప్పగింత

బయ్యారం, ఆగస్టు 15 : నకిలీ బంగారంతో మోసానికి పాల్పడిన ఘటన జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. బుధవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి సుమారు రెండు నెలల క్రితం గ్రామానికి వచ్చిన అపరచిత వ్యక్తులు నకిలీ బంగారం అంటగట్టి మోసానికి పాల్పడినట్లు తెలిసింది. ఒరిజనల్ బంగారం అని చెప్పి రూ.2 లక్షలకు విక్రయించినట్లు సమాచారం. కొద్దిరోజులు తరువాత చూసుకుంటే అది నకిలీ బంగారం అని తేలడంతో మోసపోయామని గుర్తించిన బాధితులు నకిలీ బంగారం విక్రయించిన వారి కోసం వెతకటం మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో ఇరువురు అపరచిత వ్యక్తులు బైక్‌పై సంచరిస్తుండటం, వాళ్లు ఇటీవల రాజోలులో నకిలీ బంగారంతో మోసానికి పాల్పడిన వ్యక్తులను పోలీసు ఉండటంతో బాధిత కుటుంబంతో పరిచయమున్న పలువరు స్థానికులు సమాచారం అందించారు. దీంతో బాధిత కుటుంబసభ్యులు బయ్యారం వచ్చి నకిలీ బంగారంతో మోసానికి పాల్పడిన వ్యక్తులకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. పోలీసులకు అప్పగించిన వ్యక్తులు నిజంగా నకిలీ బంగారంతో మోసానికి పాల్పడిన వారేనా.! కాదా.? అన్నది సందేహంగా మారింది. ఈ విషయమై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా.. నకిలీ బంగారంతో మోసానికి పాల్పడిన ఘటనకు సంబంధించి ఎవరు ఫిర్యాదు చేయ లేదన్నారు. ఇరువురు వ్యక్తులను దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన దానిపై విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన వ్యక్తులది రాజస్థాన్ రాష్ట్రంగా తెలుస్తుంది.

కారు బోల్తా : బాలునికి తీవ్ర గాయాలు

కేసముద్రం, ఆగస్టు 15 : కేసముద్రం స్టేషన్ ఆర్‌వోబీ సమీపంలో గురువారం కారు బోల్తాపడి మూడేళ్ల బాలునికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు తెలిపిన ప్రకారం...డోర్నకల్ విద్యుత్ శాఖలో జేఎల్ఎంగా పనిచేస్తున్న బోగి క్రాంతికుమార్ నెల్లికుదురు మండలం మేచరాజుపల్లిలో బోనాలపండుగకు హాజరయ్యారు. తెల్లవారుజామున తిరిగి తన భార్య, మూడేళ్లు, 10 నెలల వయస్సున్న ఇద్దరు కుమారులతో కలిసి కారులో డోర్నకల్‌కు వెళుతున్నాడు. కేసముద్రంలో ఆర్‌వోబీ దిగిన తర్వాత కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తాపడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న కాంత్రికుమార్, ఆయన భార్యకు స్వల్పగాయాలు కాగా మూడేళ్ల కుమారుడు విక్రాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారి బాలున్ని మరో కారులో మహబూబాబాద్‌కు అక్కడి నుంచి వరంగల్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు క్రాంతికుమార్ తెలిపారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

తొర్రూరు రూరల్, ఆగస్టు 15 : మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చెర్లపాలెంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. చెర్లపాలెం గ్రామానికి చెందిన కర్ర అశోక్‌రెడ్డి (50) బుధవారం రాత్రి బోనాల పండుగ సందర్భంగా మద్యంతాగి కుటుంబసభ్యులతో గొడవ పడ్డారు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఫత్తేపురం గ్రామశివారులో ఉన్న తన వ్యవసాయ పొలం వద్దకు వచ్చి తన లుంగితో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య పద్మ గతంలో మృతి చెందగా తల్లి కమలమ్మ, తండ్రి వెంకయ్య, కుమారుడు సందీప్‌రెడ్డి ఉన్నారు. కుమారుడు సందీప్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఉపేందర్ కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఉరేసుకొని వృద్ధురాలి మృతి

• అనుమానం అంటూ కుమార్తె ఫిర్యాదు

మరిపెడ, ఆగస్టు 15 : ఉరేసుకొని ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి మరిపెడ విలేజీలో నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. కొండి బుచ్చమ్మ (85) అనే వృద్ధురాలు ఇంటి కిటికికి దండెం తాడుతో ఉరేసుకొని మృతి చెందింది. ఈ వృద్ధురాలు కుమారుడు ఆర్నెళ్ల క్రితం మృతిచెందగా, అప్పట్నించి ఆమె తీవ్ర మనోవేదనకు గురిఫుతున్నది. మృతురాలు పెద్ద కుమార్తె లింగాల పూలమ్మ తనతల్లి మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని మరిపెడ పీఎస్‌లో గురువారం ఫిర్యాదు చేసింది. ఆ దిశగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై బోలగాని సతీశ్‌గౌడ్ తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు, కోడలు, మనవళ్లు ఉన్నారు.

జిల్లా ఉత్తమ ఉద్యోగులు వీరే

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 15 : జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుర స్కరించుకుని వివిధ శాఖల్లో విశిష్ట సేవలందించిన 122 మందిని ఉత్తమ ఉద్యో గులుగా ఎంపిక చేశారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాం చంద్రునాయక్ చేతుల మీదుగా వారికి ప్రశంసాపత్రాలను అందించారు.

ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పొ →





దేవిడ్ అదనపు కలెక్టర్ | జి.నర్సింహారావు తొర్రూరు ఆర్డీవో | అలివేలు, ఆర్డీవో మహబూబాబాద్ | నర్మద జడ్పీ సీఈవో | శాంతికుమారి డీఆర్డీఏ ఏపీడీ



పవన్‌కుమార్ కలెక్టరేట్ ఏవో | మరియన్న ఉద్యానవన శాఖ అధికారి | సుబ్బారావు సీపీవో | నర్సింహాస్వామి -బీసీ డెవలప్ మెంట్ ఆఫీసర్ | వరలక్ష్మి డీడబ్ల్యూవో



డాక్టర్ చింతా రమేష్ | లక్ష్మీనారాయణ ఏడీఏ, మానుకోట | ఉపేందర్ మునిసిపల్ డీఈ | కుశాల్‌కుమార్ ఎస్పీ పీఆర్వో | భాస్కర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ | ప్రవీణ్‌కుమార్ ఉపాధ్యాయుడు | రాములు ఉపాధ్యాయుడు | ఫిరోజ్ డీటీ | డి.మాల్యా డీటీ కలెక్టరేట్ | భగవాన్‌రెడ్డి మానుకోట తహసీల్దార్



సురేష్ ఏఈ | జయకృష్ణ, సబ్ ట్రెజరరీ అధికారి | నాగరాజు సబార్డినేట్ | నళిని నారాయణ డీపీఎం | పి.సదానందం ప్రిన్సిపాల్ | మంజుఖాన్ కురవి ఏవో | శివప్రసాద్ మానుకోట ఆర్టీసీ | వి.నర్సింగరావు హెడ్‌కానిస్టేబుల్ | సత్యనారాయణ ఇంటిలిజెన్స్, ఎస్సై | డాక్టర్ ప్రత్యూష | డాక్టర్ కె.అశోక్‌రెడ్డి

మానుకోటలో పంద్రాగస్టు వేడుకలు



మహబూబాబాద్‌లో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు



మానుకోటలో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న బీజేపీ నాయకులు



జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్



కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు15 : జిల్లా కేంద్రంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత పోలీసులచే గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో మంది త్యాగధనుల పోరాటాలతో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని చెప్పారు. జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పొ, ఎం.డేవిడ్ పాల్గొన్నారు.

- జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతృభూమి కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలి బ్రిటీష్ వారితో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి సేవా పతకాలు అందించారు.
- జిల్లా కోర్టులో జాతీయ పతాకాన్ని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పి.చంద్రశేఖరప్రసాద్ ఆవిష్కరించారు. జడ్జీలు సురేష్, తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర పద్మాకర్ రెడ్డి, పీపీ చిలకమారి వెంకటేశ్వర్లు, జీపీ కొంపెల్లి వెంకటయ్య, ఏజీపీ బోనగిరి ఆనంద్‌గుప్తా పాల్గొన్నారు.
- జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో నర్మద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అధికారులు ప్రభాకర్, కృష్ణ, నిర్మల, సాయి, బుచ్చయ్య పాల్గొన్నారు.
- మండల పరిషత్ కార్యాలయంలో మానుకోట ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి ఎల్.అలివేలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో రఘుపతి రెడ్డి, రాధిక, రమేష్‌రెడ్డి, ఇమాం పాల్గొన్నారు.
- మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ భవనం వద్ద క్లబ్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యదర్శి అశోక్‌రెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, అనుమాల వెంకటేశ్వర్లు, బీమ్లానాయక్, ప్రమోద్‌రెడ్డి, కొండపల్లి కేశవరావు, బవిరిశెట్టి వెంకటేశ్వర్లు, పర్కాల రవీందర్‌రెడ్డి, నాయిని రంజిత్, రావుల ప్రదీప్‌రెడ్డి, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, పారుపల్లి రమేష్ పాల్గొన్నారు. అనంతరం గాంధీపురం పాఠశాలలో మొక్కలు నాటి క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.
- టీఎన్జీవోస్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా మైస రోహిత్, పమ్మి నాగబ్రహ్మచారి పాల్గొన్నారు.
- పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ శాఖ సీఐ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరిండెంట్ బాదావత్ కిరణ్‌నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీఐ చిరంజీవి, టాస్క్ ఫోర్స్ సీఐ నీరజ, సిబ్బంది పాల్గొన్నారు.
- జిల్లా ఆస్పత్రిలో సూపరిండెంట్ బత్తుల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి జెండాను ఆవిష్కరించగా వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, చిట్యాల జనార్ధన్, సూర్నపు సోమయ్య, ఎడ్ల వేణుమాధవ్, యాళ్ల .పుష్పలత, పోతురాజు రాజు, మార్నేని శ్రీదేవి, దండెబోయిన వెంకన్న, సలీం, శ్రీను, సరస్వతి, పద్మ, సునిత, గంగాధర్, శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, మేనేజర్ శ్రీధర్, ఏఈలు సురేష్, కుమార్, ఇన్‌చార్జి రాజేష్ పాల్గొన్నారు.
- మహబూబాబాద్ ప్రింటర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అధ్యక్షుడు ఎడ్ల ఉప్పలయ్య, నక్క నాగార్జున, బల్లెం శ్రీనివాస్, శ్రీనివాసచారి, బొడ్ల రామకృష్ణ జంగాల వెంకటేష్ , వెంకన్న, తునికి యాకయ్య పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో..

- జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ప్రిన్సిపాల్ ఏ.బలరాంనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ లకావత్ వెంకట్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- గౌతమి జూనియర్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఆవిష్కరించారు. కళాశాల డైరెక్టర్ తక్కెళ్లపల్లి సంధ్యారాణి, ప్రిన్సిపాల్ యూ. అరుణ్‌కుమార్, బాలాజీ, భాస్కర్ పాల్గొన్నారు.
- ఏకశిల ఏంజిల్స్‌పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ కె. రమేష్‌రెడ్డి, ఇన్‌చార్జీలు మయూరీ, ఐస్లీన్ పాల్గొన్నారు.
- నలంద డిగ్రీ, జూనియర్ కళాశాలల్లోనిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్ జోలి సత్యనారాయణ, డైరెక్టర్ జోలి సాధన, ప్రిన్సిపాల్ వై.కృష్ణప్రసాద్, గట్ల శ్రీపాల్‌రెడ్డి, కేటీ. శంకర్, కృష్ణారావు, ప్రసాద్, రమేష్, బిక్షం, శేఖర్, ఉప్పలయ్య, జోలి లింగుబాబు, సుధాకర్ పాల్గొన్నారు.
- బీసీ కాలనీ మదర్సా ఇస్లామియా మిన్హాజల్ ఉలూమ్‌లో నిర్వహించిన వేడుకల్లో మౌలానా అబ్దుల్ రషీదీ, షేక్.యూసూఫ్, ఇలియజ్ మహ్మద్, ఉస్మాన్ జిద్నా, మౌలానా ముఫ్తిఆలంగీర్, ఇమ్రాన్, అక్రమం పాల్గొన్నారు.
- బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు, మోసంగి మురళి, రాచకొండ కొమురయ్య, మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, పెంటయ్య, ఇందుభారతి, సంపత్, సాయిముఖేష్, రేష్మా, ప్రశాంత్, రమేష్,యాకన్న, బాలు, శ్యాం పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల కార్యాలయాల్లో..

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్యమురళీనాయక్, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, చుక్కల ఉదయ్‌చందర్, గుగులోతు దస్రూనాయక్, ఎమ్డీ. హరుణ్, బానోత్ ప్రసాద్, పోతురాజు రాజు, నారోజు సత్యమనోరమ, నిమ్మల శ్రీనివాస్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ రవినాయక్, వెంకటేశ్వర్లు, కోడి శ్రీను, విజయలక్ష్మి, భూక్య లక్ష్మి, పద్మ, మీసాల సురేష్, సల్వాది దిలీప్ , బండి వెంకన్న పాల్గొన్నారు.

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోతు కవిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, ఎమ్డీ. ఫరీద్, షేక్, మహబూబ్‌పాషా, రంజిత్, ముత్యం వెంకన్న, బూర్ల ప్రభాకర్, తేళ్ల శ్రీనివాస్, మార్నేని రఘు, కిరణ్, కన్న, పొన్నాల యుగేందర్, నీలేష్ రాయ్, రాము, అసిఫ్అలీ, రాజేష్ పాల్గొన్నారు.
- టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర నాయకులు కొండపల్లి రాంచందర్‌రావు,సుతారపు వెంకటనారాయణ, ప్రేమ్‌చంద్‌వ్యాస్, భూక్య సునిత మంగిలాల్, కొండపల్లి రాంచంద్రమ్మ, నవీన్, బాలునాయక్, వీరునాయక్, లక్ష్మయ్య, నరేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
- సీపీఐ వీరభవన్‌లో జరిగిన వేడుకల్లో జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, శ్రావణ్, మేక వీరన్న, మహమూద్, అశోక్, రవీందర్, ప్రవీణ్,చిదిరాల జ్ఞానేశ్వర్, పద్మ, శ్రీనాథ్, రమేష్, చంద్రబోస్, శ్రీను పాల్గొన్నారు.

ఊరూరా మువ్వన్నెల జెండా రెపరెపలు

మహబూబాబాద్ రూరల్/మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 15 : జిల్లా వ్యాప్తంగా గురువారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలు, మండల కేంద్రాలు, మునిసిపాలిటీల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

- తొర్రూరు కోర్టు ఆవరణలో జడ్జి మట్ట సరిత, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నర్సింహారావు, తహసీ ఆఫీస్‌లో తహసీల్దార్ వినోద్‌కుమార్, మండల పరిషత్‌లో ఎంపీడీవో వేణుమాధవ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఉపేందర్, ఆర్టీసీ డిపోలో డీఎం పద్మావతి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ కార్యాలయంలో సీతారాములు, బీజేపీ పార్టీ కార్యాలయంలో రవిబాబు, కుమార్ జాతీయ జెండాలను ఎగురవేశారు.
- కేసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తాళ్లూరి దామోదర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హరిప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మురళీధర్‌రాజ్, మార్కెట్లో ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు, రైతువేదికలో ఏవో బి.వెంకన్న, ఎంఆర్‌సీలో నోడల్ అధికారి కొత్త జగన్మోహన్‌రెడ్డి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం రాజీర్, కేసముద్రం స్టేషన్ కూడలిలో ఎలొహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్‌నాయక్, కేసముద్రం విలేజి శ్రీవివేకవర్ధిని హైస్కూల్లో కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్, లయన్స్‌భవన్‌లో క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. శ్రీవివేకర్ధిని హైస్కూల్లో విద్యార్థుల విన్యాసాలు అలరించాయి.
- చిన్నగూడూరు మండల పరిషత్‌లో ప్రత్యేక అధికారి వరలక్ష్మి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఝాన్సీ, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్అలీ, ఇతర శాఖల్లో అధికారులు జెండాను ఆవిష్కరించారు.
- మరిపెడ మునిసిపల్‌లో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, పీఏసీఎస్ ఆఫీస్‌లో చైర్మన్ చేపల యాదగిరిరెడ్డి, తహసీ ఆఫీస్‌లో తహసీల్దార్ సైదులు, మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సింధూరకుమారి, పీఎస్‌లో సీఐ రాజ్‌కుమార్, ఎస్సై సతీష్‌గౌడ్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ శోభన్‌బాబు, ఏవో వీరాసింగ్, ఫర్టిలైజర్ అసోసియేషన్ కార్యాలయంలో కాలం శ్రీనివాస్‌రెడ్డిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



కేసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అధికారులు

- మరిపెడ మండలంలోని అనేపురం శివారు వెంకట్యతండాలో ప్రత్యేక అధికారి వీరాసింగ్ జెండాను ఆవిష్కరించారు.
- దంతాలపల్లి తహసీ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావు, మండల పరిషత్‌లో ఎంపీడీవో వివేక్రం, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజు జాతీయ జెండాలను ఎగురవేశారు.
- పెద్దవంగర తహసీల్‌కార్యాలయంలో తహసీల్దార్ వి.మహేందర్, మండల పరిషత్‌లో ఎంపీడీవో వేణుమాధవ్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై విజయ్‌రాజు, మండల సమైక్యలో ఏపీఎం రమణచారి, రైతు వేదికలో ఏఈవో మానస, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈదురు ఐలయ్య, బీజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దాతలు నోట్‌పుస్తకాలు అందించారు.
- ఇనుగుర్తి తహసీల్ కార్యాలయంలో నయాబ్ తహసీల్దార్ రవి, జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం రూపారాణి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, బీఆర్ఎస్ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- గార్ల తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ కె.రవీందర్, మండల పరిషత్‌లో ఎంపీడీవో మంగమ్మ, విద్యుత్‌శాఖ కార్యాలయంలో మహేష్‌బాబు, జీపీలో కార్యదర్శి లక్ష్మణ్, సొసైటీలో చైర్మన్ వడ్లముడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తాళ్లపల్లి కృష్ణగౌడ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జీనత్‌కుమార్, వ్యవసాయశాఖలో కావటి రామారావు, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ రాజ్‌కుమార్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.
- గూడూరు తహసీల్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కోమల, మండల ప్రజాపరిషత్‌లో ఎంపీడీవో వీరస్వామి, పీహెచ్‌సీలో సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, సొసైటీలో చైర్మన్ చల్లా లింగారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సీఐ బాబురావు, ఎమ్మార్సీలో ఎం.సుధాకర్, అటవీశాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో ఎఫ్‌డీవో చంద్రశేఖర్, రేంజ్ కార్యాలయంలో బీట్ అధికారి మొగిలయ్య, అరవింద పాఠశాలలో కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ బిక్షపతి, ఐసీడీఎస్‌లో ఏసీడీపీవో విజయలక్ష్మి, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు, బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్‌యాదవ్‌లు జెండాలను ఆవిష్కరించారు.
- బయ్యారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ, మండల పరిషత్‌లో ఇన్‌చార్జ్ ఎంపీడీవో దైవదినం, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో రాంజీనాయక్‌తో పాటు ఆయాశాఖల కార్యాలయం శాఖాధిపతులు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.
- సీరోలు తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శారద, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నగేష్ జాతీయ పతాకాలను ఎగురవేశారు.
- కురవి తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్‌రెడ్డి, మండల పరిషత్‌లో ఎంపీడీవో వీరబాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సతీష్, రైతు వేదికలో ఏఈవో పున్నమి, గ్రామపంచాయతీలో కార్యదర్శి విజయలక్ష్మి, జడ్పీహెచ్ఎస్‌లో హెచ్.ఎం.వహీద్, నాగార్జున, సిద్ధార్థ, సరస్వతి విద్యాలయాల్లో రవి, కార్తీక్, డాక్టర్ శ్రీనివాస్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.
- డోర్నకల్ మునిసిపల్‌లో చైర్మన్ వాంకుడోతు వీరన్న, జడ్పీ హైస్కూల్లో హెచ్.బండి నర్సింహారావు, గాంధీసెంటర్‌లో వైస్ చైర్మన్ కోటిలింగం, మండల ప్రజాపరిషత్‌లో ప్రత్యేక అధికారి నర్సింహామూర్తి, తహసీల్ గ్రంథాలయంలో లైబ్రేరియన్ గౌస్‌పాషా, తహసీల్దార్ కృష్ణవేణి, సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం శంకర్‌నాయక్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజేష్, పీహెచ్‌సీలో డాక్టర్ సాద్విజా, ఎస్టీ హాస్టల్‌లో వార్డెన్ వీరస్వామి, ఎస్సీ హాస్టల్‌లో వార్డెన్ వీరన్నలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.
- కొత్తగూడ తహసీల్‌లో తహసీల్దార్ రమాదేవి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కుషకుమార్, మండల పరిషత్‌లో ఎంపీడీవో రావీంద్రప్రసాద్, కాంగ్రెస్ కార్యాలయంలో వజ్జ సారయ్య, బీఆర్ఎస్ కార్యాయలంలో కొమ్మనబోయిన వేణు, గ్రామపంచాయతీల్లో కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గంగారం తహసీల్‌లో తహసీల్దార్ రాము, మండల పరిషత్‌లో ఎంపీడీవో అప్పారావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రవికుమార్, పీహెచ్‌సీలో వైద్యులు ప్రత్యూష, కోమట్లగూడెంలో వైద్యాధికారి మురళి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.
- నెల్లికుదురు తహసీ ఆఫీస్‌లో తహసీల్దార్ కె.రాజు, మండల పరిషత్‌లో ఎంపీడీవో బాలరాజు, పీఏసీఎస్‌లో చైర్మన్ లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రమేష్‌బాబు జెండాలను ఆవిష్కరించారు.

వంద అడుగుల జెండా వద్ద..

- తొర్రూరు : డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో వంద అడుగుల జాతీయ జెండా వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ఆర్మీ అధికారి భాస్కర్ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ డిపో ఆవరణంలో డీఎం పద్మావతి, చాంబర్ ఆఫ్ కామర్స్‌లో చాంబర్ అధ్యక్షుడు మచ్చ సురేష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెండా కమిటీ చైర్మన్ డాక్టర్ సోమేశ్వర్‌రావు, కమిటీ సభ్యులు, చాంబర్ సభ్యులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న రిటైర్డ్ ఆర్మీ అధికారి